క్లుప్తంగా

గాజువాక సీఐ బాధ్యతల స్వీకరణ



పార్థసారథి

అక్కిరెడ్డిపాలెం: గాజువాక లా అండ్ ఆర్డర్ సీఐగా ఎ.పార్థసారథి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన మూడో పట్టణ లా అండ్ ఆర్డర్‌గా సీఐగా పనిచేస్తూ బదిలీపై గాజువాక సీఐగా విచ్చేశారు. గతంలో సీఐడీ, జీఆర్‌పీ సీఐగా, ఆనందపురం పీఎస్‌లో పని చేశారు. గాజువాక లా అండ్ ఆర్డర్ ఎస్‌ఐలతో సమావేశం నిర్వహించి లా అండ్ ఆర్డర్‌ను కఠినంగా అమలు చేయాలన్నారు. రౌడీ షీటర్ల, పాత నేరస్తులపై నిఘా ఉంచాలని సూచించారు.

వినియోగదారులకు నాణ్యమైన సేవలు



వినియోగదారుల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న సీజీఆర్‌ఎఫ్ ప్రతినిధులు

అక్కిరెడ్డిపాలెం: ఆటోనగర్‌లోని విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారవేదిక నిర్వహించారు. శుక్రవారం సీజీఆర్‌ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీజీఆర్‌ఎఫ్ చైర్మన్ బి.సత్యనారాయణ, సభ్యులు ఎం.శ్రీనివాసరావు, సురేంద్రకుమార్ పాల్గొని వినియోగదారుల సమస్యలపై అర్జీలు స్వీకరించారు. అనంతరం టీఎస్ఆర్, టీబీకే కళాశాలలో విద్యార్థులకు కన్స్యూమర్ ఫోరంపై అవగాహన కల్పించారు. విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యంగా సంస్థ పని చేస్తుందని చెప్పారు. జోన్ – 2 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కె.నాయుడు 1912, సోలార్ సూర్య ఘర్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ



గణపతి ఆలయంలో కుంకుమ పూజ చేస్తున్న మహిళలు

పెదగంట్యాడ: మండలంలోని పలు ప్రాంతాల్లో వరసిద్ధి వినాయక మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా జీవీఎంసీ 76వ వార్డు నడుపూరులోని సంకటమోచన గణపతి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు మంత్రి నరసింహమూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం కుంకుమ పూజలు చేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని గణపతికి విశేష పూజలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు మంత్రి శంకరనారాయణ, పల్లా చినతల్లి, పెంటారావు, కులుకూరి శ్రీనివాసరావు, శీర చిన్నారావు, ఇంటక్ నాయకుడు నీరుకొండ రామచంద్రరావు పాల్గొన్నారు.

హెచ్‌ఆర్ అధికారి రాధికకు సత్కారం



అవార్డు గ్రహీత రాధికను సత్కరిస్తున్న హెచ్‌ఆర్ అధికారులు, సిబ్బంది

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ హెచ్‌ఆర్ డీజీఎం డాక్టర్ దాసరి రాధికను శుక్రవారం హెచ్‌ఆర్ అధికారులు, సిబ్బంది సత్కరించారు. ఇటీవల ఆమె న్యూఢిల్లీలో ప్రతిష్టాత్మక జెండర్ డైవర్సిటీ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఈడీ (వర్క్స్) బిల్డింగ్ హెచ్‌ఆర్ కాన్ఫరెన్స్ హాలులో హెచ్‌ఆర్ అధికారులు, సిబ్బంది ఆమెను అభినందించారు. ప్లాంట్ పర్సనల్ జీఎం ఎస్.భాను మాట్లాడుతూ హెచ్‌ఆర్ అధికారిగా డాక్టర్ రాధిక అందించిన సేవలకు గుర్తింపుగా జాతీయ స్థాయి జెండర్ డైవర్సిటీ అవార్డు అందుకోవడం ప్రసంశనీయమన్నారు. సన్మాన గ్రహీత రాధిక మాట్లాడుతూ విధి నిర్వహణలో సహకరించిన సహోద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఆర్ అధికారులు వి.అరుణ, సైగల్, ఖర్, మురళీమోహన్, వి.ఎల్.పి. లాల్, బి. జోగారావు పాల్గొన్నారు.



ఐడీ డ్రైవర్స్ కాలనీ రోడ్డు



ఎల్‌బీఎస్ నగర్ కొండవాలులో ..



కొండవాలులో ప్రమాదకరంగా రోడ్డు

రోడ్లు అధ్వానం.. నిత్యం నరకం

- ధ్వంసమైన రోడ్లు
- ఎల్‌బీఎస్ నగర్ కొండవాలులో జారి పడుతున్న మట్టిపెళ్లలు
- శిథిలమైన ఎల్వీ నగర్ ప్రధాన రహదారి
- డ్రైవర్స్ కాలనీ రోడ్డుదీ అదే పరిస్థితి



ఎల్‌బీఎస్ ప్రధాన రహదారి



ఎల్వీనగర్ మెయిన్ రోడ్ దుస్థితి

గాజువాక: జీవీఎంసీ 70వ వార్డులోని మూడు ప్రధాన కాలనీల రోడ్లు అస్తవ్యస్తంగా మారాయి. రాకపోకలకు జనం నిత్యం నరకం చూస్తున్నారు. ఎల్‌బీఎస్ నగర్ కొండవాలులో మట్టిపెళ్లలు విరిగి పడుతుండగా, మిగిలిన కాలనీల రోడ్లు నడవడానికి కూడా వీల్లేని విధంగా మారిపోయాయి.

ఇదీ పరిస్థితి

ఎల్‌బీఎస్ కొండవాలు ప్రాంతంలోఎస్సీ కాలనీ రోడ్డు శిథిలమైంది. చిన్నపాటి వర్షం కురిసినా మట్టిపెళ్లలు జారి కింద ఉన్న ఇళ్లపై పడుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. గతంలో ఇక్కడ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి జీవీఎంసీ అధికారులు రూ.10 లక్షలు మంజూరు చేశారు. అయితే, ఇనుము (ఐరన్) విషయాన్ని ప్రస్తావించకుండా అంచనాలు రూపొందించడంతో ఆ పని ఆగిపోయింది. ఫలితంగా ఆ నిధులను వేరే పనులకు ఖర్చు చేయడంతో రిటైనింగ్ వాల్ నిర్మాణం నిలిచిపోయింది. మళ్లీ కొత్తగా ప్రతిపాదనలు తయారు చేస్తే తప్పా ఈ సమస్య పరిష్కారమయ్యే అవకాశం కనిపించడం లేదు.

- ఎల్‌బీఎస్ నగర్ ప్రధాన రహదారి ధ్వంసమైంది. ఈ రోడ్ నేరుగా చట్టివానిపాలెం, ఆటోనగర్‌కు అనుసంధానమై ఉంటుంది. భూగర్భ డ్రైనేజీ నిర్మాణం కోసం గతంలో ఈ రోడ్డు తవ్వేశారు. అటు పైప్‌లైన్ నిర్మాణం చేపట్టక, ఇటు గోతులు కూడా పూడ్చకపోవడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు.
- డ్రైవర్స్ కాలనీ రహదారి అధ్వానంగా తయారైంది. ఈ రోడ్‌లో భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మించారు. సంబంధిత కాంట్రాక్టర్ తవ్విన రోడ్డు సరిగా పూడ్చకపోవడంతో రోడ్డు మొత్తం గోతులమయంగా మారిపోయింది. దీంతో ఆ రోడ్‌లో రాకపోకలు సాగించాలంటేనే జనం హడలిపోయే పరిస్థితి కనిపిస్తోంది.
- ఎల్వీ నగర్ ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసమైంది. రోడ్డుతోపాటు మురుగునీటి కాలువ కూడా పాడైపోవడంతో నివాసులు అవస్థల పాలవుతున్నారు. ఈ రోడ్డు డ్రైవర్స్ కాలనీ, ఎలీవ్వనగర్, కుంచుమాంబ కాలనీలకు అనుసంధానమై ఉంటుంది. దీన్ని అధికారులు పట్టించుకోకపోవడంతో జనం ఇబ్బంది పడుతున్నారు.

అధికారులు స్పందించాలి



కాలనీలో ప్రధాన రహదారులు శిథిలావస్థలో ఉన్నాయి. వీటిపై మేము ఇప్పటికే అధికారులకు చాలా సార్లు విన్నవించాం. అయినప్పటికీ పరిష్కారం కాలేదు. ఇప్పటికైనా స్పందించి రోడ్లకు మరమ్మతులు నిర్వహించాలి. కొన్నిచోట్ల రోడ్లను కొత్తగా నిర్మించాల్సిన అవసరం కూడా ఉంది. – కె.ఎస్.నాయుడు,ఎల్వీనగర్.

నడిచే పరిస్థితి లేదు



వార్డులో కొన్ని రోడ్లలో నడిచి వెళ్లే పరిస్థితి కూడా ఉండడం లేదు. దీనిపై అధికారులకు, ప్రజా ప్రతినిధులకు కూడా వివరించాం. కొన్ని రోడ్లు అసంపూర్తి పనులతో అస్తవ్యస్తంగా మారాయి. సంబంధిత అధికారులు, నాయకులు స్పందించి రోడ్ల సమస్యను పరిష్కరించాలి.

– నీలాతి అచ్చిబాబు, ఎల్‌బీఎస్ నగర్.

సెయిల్‌లో విలీనంతోనే స్టీల్‌ప్లాంట్‌కు భవిష్యత్తు



సమావేశంలో మాట్లాడుతున్న రాజశేఖర్

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేస్తేనే భవిష్యత్తు ఉంటుందని స్టీల్ ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. సెంట్రల్ స్టోర్స్ యూనియన్ పాయింట్ వద్ద శుక్రవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సెయిల్ విలీనం చేయాలని ఢిల్లీలో కేంద్ర మంత్రి కుమారస్వామి, కార్యదర్శులను కలిసి వివరించామన్నారు. ప్లాంట్‌కు ఆర్థిక ప్యాకేజీ ఇవ్వడంతో పాటు సెయిల్‌లో విలీనం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. దీనిపై వారు సానుకూలంగా స్పందించారని, త్వరలో మంచి నిర్ణయం వెలువడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు నీరుకొండ రామచంద్రరావు, నాయకులు కారు రమణ, బి.ఎన్. రాజు, అవతారం, సుబ్బయ్య, రమణమూర్తి, కొమ్ము ప్రసాద్, మద్ది అప్పలరాజు, బి.టి. జగదీష్, డి. మోహన్, పి.వి. నగేష్, గోపాలరాజు, వేణువర్మ తదితరులు పాల్గొన్నారు.

ఆల్బెండజోల్‌తో నులిపురుగులకు చెక్



అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దేవాడ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ ప్రసాద్ రాజా

పెదగంట్యాడ: జీవీఎంసీ 77వ వార్డు దేవాడ పీహెచ్‌సీ పరిధిలో ప్రతి చిన్నారికి నులిపురుగు నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు దేవాడ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ ప్రసాద్ రాజా తెలిపారు. ఈ మేరకు పీహెచ్‌సీ వద్ద శుక్రవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తమ పీహెచ్‌సీ పరిధిలోని ఎనిమిది అంగన్వాడీ కేంద్రాలు, 8 పాఠశాలలకు నులిపురుగుల నివారణ మాత్రలు అందజేశామని తెలిపారు. అలాగే నమ్మిదొడ్డి పీహెచ్‌సీ పరిధిలోని 12 అంగన్‌వాడీ కేంద్రాలు, 12 పాఠశాలల విద్యార్థులతో పాటు జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశామని వివరించారు. కార్యక్రమంలో పీహెచ్‌ఎన్ అన్నపూర్ణ, ఎంపీహెచ్‌ఈవో శ్రీనివాసరావు, బి.గోపాలం, దేవాడ, నమ్మిదొడ్డి పీహెచ్‌సీ పరిధిలోని ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉక్కు పరిరక్షణే ఏచూరికి నిజమైన నివాళి



సీతారాం ఏచూరికి నివాళులర్పిస్తున్న అఖిల పక్ష కార్మిక సంఘాల నాయకులు

ఉక్కునగరం: విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకోవడమే సీతారాం ఏచూరికి ఇచ్చే నిజమైన నివాళి అని ఉక్కు అఖిల పక్ష నాయకులు అన్నారు. సీపీఎం జాతీయ ప్రధానకార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభను శుక్రవారం స్టీల్ సీఐటీయూ ఆధ్వర్యంలో స్టోర్స్ జంక్షన్ వద్ద నిర్వహించారు. వివిధ సంఘాల నాయకులు ఆయన చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ పరిశ్రమలపై అవగాహనతో కూడిన ప్రసంగాలను ప్రతీ ఒక్కరికీ అర్థమయ్యేలా ప్రసంగించడం ఏచూరి ప్రత్యేకత అన్నారు. బీహెచ్‌పీవీను బీహెచ్‌ఈఎల్‌లో విలీనం చేయడం, షిప్‌యార్డ్‌ను డిఫెన్స్‌లో విలీనం చేయం వంటి కమిటీలకు ఆయన చైర్మన్‌గా వ్యవహరించి విలీనంలో కీలంగా వ్యవహరించారన్నారు. ఆయన విలువలతో కూడిన రాజకీయ జీవితం గడిపారని కొనియాడారు. సీఐటీయూ నాయకులు జె. అయోధ్యరామ్, యు. రామస్వామి, వై.టి.దాస్, ఐఎన్‌టీయూసీ నాయకులు మంత్రి రాజశేఖర్, నీరుకొండ రామచంద్రరావు, ఏఐటీయూసీ నాయకులు కె.ఎస్.ఎన్. రావు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో ఉక్కు అధికారుల సంఘం ప్రధానకార్యదర్శి కె.వి.డి. ప్రసాద్, బయ్యే మల్లయ్య, బి. అప్పారావు, డి. అప్పారావు, డి.వి. రమణారెడ్డి, జి. నరేంద్ర, ముత్యాలు, శ్రీనివాసనాయుడు, రామ్‌కుమార్, వరసాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సోలార్ వినియోగంతో విద్యుత్ బిల్లుల ఆదా

- ఈపీడీసీఎల్ ఈఈ రామకృష్ణ



సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని ఈఈ రామకృష్ణకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

అగనంపూడి: సోలార్ వాడకంతో విద్యుత్ బిల్లుల భారంతోపాటు విద్యుత్ వెతలు తప్పుతాయని ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.రామకృష్ణ అన్నారు. అగనంపూడి సీడబ్ల్యూసీలో శుక్రవారం సాయంత్రం సోలార్ వాడకం, రాయితీలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం విధివిధానాలను వివరించారు. సోలార్ వాడకం వల్ల కలిగే ప్రయోజనాలు, బ్యాంక్‌ల నుంచి వచ్చే రాయితీలపై అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా రాయితీ అందిస్తుందన్నారు. 120 యూనిట్ల ఉత్పత్తి చేసే సోలార్ రూఫ్ ఏర్పాటు చేయడం వల్ల విద్యుత్ బిల్లులు రెండింతలు తగ్గుతాయన్నారు. వీటిపై ప్రభుత్వాలు రూ.30వేల వరకు రాయితీ అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా అగనంపూడి నిర్వాసితకాలనీల అవసరార్థం నిర్వాసిత కాలనీల్లో ఇండోర్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఈపీడీసీఎల్ డీఈఈ డీఎస్ఎస్ ప్రసాద్, బి.కనకారావు, ఏఈ లక్ష్మణ్‌కుమార్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

ఫెస్ట్‌లతో నూతన ఆవిష్కరణలకు చోటు



విస్తా టెక్ ఫెస్ట్‌ను ప్రారంభిస్తున్న అతిథులు



నమూనాలను తిలకిస్తున్న అతిథులు

అగనంపూడి: కొంగొత్త ఆలోచనలు, నూతన ఆవిష్కరణలకు విస్తా టెక్ ఫెస్టివల్ దోహదపడుతుందని ఎంఎస్ఎంఈ మార్కెటింగ్ హెడ్ వికాస్ పాండా అన్నారు. దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న విస్తా 2024 టెక్ ఫెస్ట్ (గ్రీన్ ఎనర్జీ ఆవిష్కరణ) ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆలోచనలకు పదునుపెట్టడానికి ఇటువంటి సదస్సులు అవకాశం కల్పిస్తాయన్నారు. డీఎఫ్‌వో చంద్రమౌళి మాట్లాడుతూ ఏది సాధించాలన్నా విద్యార్థులకే సాధ్యమన్నారు. భవిష్యత్ ఉజ్వలంగా ఉండాలంటే ఆలోచనా విధానంలో మార్పులు రావాలన్నారు. విద్యార్థులు హ్యాక్ థాన్, యాప్ డిజైన్, డ్రోన్ కాంపిటేషన్, ప్రాజెక్టు ఎక్స్‌పో, ఫొటోగ్రఫీ, బిగ్‌బిజినెస్, ఐడియా థాన్ వంటి అంశాల్లో పలు ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ జె.సుధాకర్, రెక్టార్ వి.మధుసూదనరావు మాట్లాడుతూ వివిధ ఇంజినీరింగ్ కళాశాలల నుంచి ఐదువేల మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు.

ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించాలి

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఎన్నికలు వెంటనే యాజమాన్యం నిర్వహించాలని స్టీల్‌ప్లాంట్ దళిత నాయకులు ఎస్. రమేష్‌కుమార్, డి. మోహన్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం ఉక్కునగరంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ అసోసియేషన్ ఎన్నికలు 2022 సెప్టెంబర్ 11న జరిగాయన్నారు. ప్రస్తుత అసోసియేషన్ రెండేళ్ల కాలపరిమితి ఈనెల 11తో ముగిసిందన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు సంబంధించిన అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వెంటనే ఎన్నికల నిర్వహణకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుత కమిటీ నామమాత్ర కార్యక్రమాలకు మాత్రమే పరిమితం కావాలని, కొత్త నిర్ణయాలు తీసుకోకుండా ఎస్సీ, ఎస్టీ సెల్ అధికారులు ఆదేశాలు జారీ చేయాలన్నారు. సమావేశంలో ఆర్. జగదీష్‌కుమార్, పి. సోమునాయుడు, సీహెచ్. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు

మర్రిపాలెం : ఇటీవల వినాయక నిమజ్జన వేడుకల సందర్భంగా విధులు నిర్వహిస్తున్న పోలీసులపై దాడికి పాల్పడడంతో కంచరపాలెం పోలీసులు ఒకరిపై కేసు నమోదు చేశారు. ఐదో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి సూర్యానగర్ వద్ద గురువారం రాత్రి వినాయక నిమజ్జనం వేడుకలు నిర్వహించారు. ఈ సమయంలో కంచరపాలెం పోలీస్ స్టేషన్ కానిస్టేబుళ్లు నారాయణ, భూలక్ష్మి, అక్కునాయుడు, ఎస్‌వీ రమణ విధుల్లో ఉన్నారు. ఈ క్రమంలో రాత్రి 10 : 30 గంటలు దాటిందని, నిబంధనలు అతిక్రమించకూడదని, సౌండ్ సిస్టమ్ ఆపాలని నిర్వాహకులను కోరారు. అయినా పట్టించుకోకుండా నిర్వాహకులు, స్థానిక యువకులు కలిసి చిందులేశారు. ఈ విషయమై పోలీసులు మరోసారి చెప్పడంతో సత్యనగర్ ప్రాంతానికి చెందిన నీలపు రమేష్ దురుసుగా ప్రవర్తించడంతో కానిస్టేబుల్ రమణ కింద పడిపోయారు. దీంతో అతను కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న పోలీసులు సత్యనగర్‌కు చెందిన నీలపు రమేష్‌ను అదుపులోకి తీసుకుని శుక్రవారం రిమాండ్‌కు తరలించారు. ఎస్ఐ షేక్ సమీర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విశేషంగా అన్నసమారాధనలు

గణపతి నవరాత్రి ఉత్సవాలు గాజువాక నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ప్రత్యేక పూజలతో పాటు ఉత్సవ కమిటీలు అన్నసమారాధనలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం పలు ప్రాంతాల్లో నిర్వహించిన అన్న సంతర్పణల్లో వేలాది మంది అన్నప్రసాదాలు స్వీకరించారు.



వడ్లపూడి యాతపాలెంలో అన్న ప్రసాదాలు వడ్డిస్తున్న కోమటి శ్రీనివాసరావు దంపతులు



సీకువానిపాలెంలో అన్నప్రసాదం వడ్డిస్తున్న పల్లా కార్తీక్



ఉప్పర కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న బొడ్డ గోవింద్



వలంటీర్లతో వైఎస్సార్ సీపీ వార్డు ఇన్‌చార్జి గుడివాడ లతీష్



అన్నసమారాధనను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ గోవింద రెడ్డి

పెదగంట్యాడ: జీవీఎంసీ 75వ వార్డు పరిధిలోని సీకువానిపాలెంలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మండపం వద్ద భారీ ఎత్తున అన్న సమారాధన నిర్వహించారు. కార్యక్రమాన్ని పల్లా కార్తీక్, చెల్లు బోయిన నాయుడు ప్రారంభించారు. సీకువానిపాలెం గ్రామాధ్యక్షుడు సారిపిల్లి నాయుడు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వడ్లపూడి..ఉప్పరకాలనీలో..

అగనంపూడి: జీవీఎంసీ 87వ వార్డు వడ్లపూడి యాతపాలెంలో గణేష్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన అన్న సమారాధనను వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోమటి శ్రీనివాసరావు, రమాదేవి దంపతులు ప్రారంభించారు. కార్యక్రమంలో చేబోలు శంకర్, శ్రీను, హరీష్, దొర, కల్యాణ్, యశోద బాలాజీతదితరులు పాల్గొన్నారు.

- వార్డులోని ఉప్పరకాలనీలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బొడ్డ గోవింద్ ప్రారంభించారు. వడ్లపూడి బాల గణపతి యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు ఆడారి శ్రీను, అప్పలనాయుడు, జి.శ్రీను, వెసూరప్పారావు, గజ్జెల శ్రీనివాస్, జగ్గారావు పాల్గొన్నారు.

మింది.. తుంగ్లాంలో..

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 68వ వార్డు మిందిలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. వార్డు పరిధిలో పలు చోట్ల జరిగిన కార్యక్రమాల్లో గ్రామంలో వలంటీర్లు విశిష్ట సేవలు అందించారు. వారిని వార్డు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి గుడివాడ లతీష్ ప్రత్యేకంగా అభినందించారు.

- 69వ వార్డు తుంగ్లాంలో నిర్వహించిన భారీ అన్నసమారాధనను వార్డు కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మించాలని వినతి

అక్కిరెడ్డిపాలెం: జీవీఎంసీ 69వ వార్డు తుంగ్లాంలో శ్మశానవాటికకు ఆనుకొని ఉన్న భెల్ (హెచ్‌పీవీపీ) ప్రహరీని పునర్నిర్మించాలని కోరుతూ భెల్ (హెచ్‌పీవీపీ) ఈడీకి శుక్రవారం వార్డు కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి ఏజీఎం (హెచ్‌ఆర్) ఎస్.లీలకు వినతి పత్రం అందజేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ తుంగ్లాంలో శ్మశానవాటికను జీవీఎంసీ రూ.3 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేశారన్నారు. అయితే సంస్థ తూర్పువైపు గోడ 4 అడుగుల ఎత్తులో ఉందని ఆ కారణంగా దొంగలు గోడదూకి సంస్థలోకి ప్రవేశించి దొంగతనాలకు పాల్పడే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో సంస్థ మేనేజర్ (హెచ్‌ఆర్) జి.చంద్రశేఖర్, ప్రతినిధులు కొల్లి దేముడు, ఎస్.సాహు, పి.వి.ఎస్.ఎన్.రాజు, రవీంద్రబాబు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న దీపారాధన



అక్కిరెడ్డిపాలెం వాటర్ ట్యాంక్ వద్ద దీపారాధన చేస్తున్న భక్తులు

అక్కిరెడ్డిపాలెం: వినాయక ఉత్సవాల్లో భాగంగా జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలేనికి చెందిన శ్రీ దుర్గమాంబ యూత్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ఎదురుగా వాటర్ ట్యాంక్ వద్ద మైదానంలో దీపారాధన నిర్వహించారు. మహిళలు పాల్గొని దీపాలు వెలిగించారు.

సందడిగా గ్రాండ్ పేరెంట్స్‌డే



సందడి చేస్తున్న చిన్నారులు

గాజువాక: స్థానిక రవీంద్ర భారతి స్కూల్‌లో చిన్నారులు సందడి చేశారు. శుక్రవారం నిర్వహించిన గ్రాండ్ పేరెంట్స్ డే సందర్భంగా చిన్నారులు పాటలు, నృత్యాలతో అలరించారు. ఈ సందర్భంగా అమ్మమ్మలు, తాతయ్యలకు పాదపూజ చేసి దీవెనలు అందుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ పి.ఆర్.కవిత వారికి శుభాకాంక్షలు తెలిపారు.